హిందువులపై దాడులను అరికట్టాలి

బంగ్లాదేశ్‌లో జరిగిన ఘటనను ఖండిస్తూ పలుచోట్ల ర్యాలీలు చేపట్టిన హిందూ సంఘాల నాయకులు

షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 14: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకుడు బండారి రమేశ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబాయ్య, పలువురు నాయకులు డిమాండ్ చేశారు. హిందు సంఘాల ఐక్య వేదిక పిలుపు మేరకు బుధవారం షాద్‌నగర్ హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. ర్యాలీలో విశ్వహిందూ పరిషత్, బీజేపీ, హిందూ వాహిని, ఏబీవీపీ, బజరంగదళ్, పలు హిందూ సంఘాల నాయకులు, విద్యార్థులు నల్ల బ్యాడ్జీలు ధరించి జై శ్రీరామ్, జై భారత్ మాతాకీ జై, వందే మాతరం అంటూ నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హిందూ ధర్మాన్ని, హిందూ దేశాన్ని నాశనం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఇక్కడి ముస్లింలు ఎందుకు ప్రశ్నించడం లేదని ప్రశ్నించారు. హిందువులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. హిందువులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మురళీ, వెంకటేశ్, వంశీ, అశోక్, భూషణ్, రిషికేశ్, సాయి, లక్ష్మణ్, రవిశర్మ, కరుణాకర్, మహేశ్ పాల్గొన్నారు.

షాద్‌నగర్ టౌన్: ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ సంఘాల నాయకులు

సాగర్ ప్రధాన రహదారిపై ర్యాలీ

తుర్కయాంజాల్, ఆగస్టు 14: బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ తుర్కయాంజాల్ మున్సిపాలిటీ హిందూ పరిరక్షణ సమితి నాయకుడు రమేశ్ ఆధ్వర్యంలో బుధవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చౌరస్తాలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పలు పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ హిందువులపై జరుగుతున్న దాడులను ప్రపంచ దేశాలు ఖండించాలని డిమాండ్ చేశారు. హిందూ ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని బంగ్లాదేశ్ లోని హిందువులకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కల్యాణ్‌నాయక్, నాయకులు పోరెడ్డి నర్సింహారెడ్డి, కరుణాకర్, నర్సింహాగౌడ్, నోముల కార్తీక్‌గౌడ్, యాదిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, మైలారం బాబు, ధనరాజ్, రాజిరెడ్డి, శ్రవణ్ కుమార్, రాములు, బలరాం, స్వామి గౌడ్, దాస్ గౌడ్ పాల్గొన్నారు.

హిందువులంతా ఐక్యంగా ఉండాలి

చేవెళ్ల టౌన్ : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బుధవారం చేవెళ్ల బంద్ నిర్వహించారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా మూసివేశాయి. వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ర్యాలీ ప్రారంభించి షాబాద్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. హిందువులందరూ ఐక్యంగా ఉండి దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్ సాగర్ ప్రధాన రహదారిపై ర్యాలీగా తరలిన నాయకులు

చేవెళ్ల టౌన్ : చేవెళ్లలో ర్యాలీ చేపట్టిన హిందువుల ఐక్యవేదిక నేతలు

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న చుక్కాపూర్ గ్రామస్తులు

గ్రామాలను అభివృద్ధి చేస్తాం

కడ్తాల్ (తలకొండపల్లి), ఆగస్టు 14: నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి పరుస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటి స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు. గ్రామంలో పశు వైద్యాధికారిని నియమించాలని, చుక్కాపూర్–చెన్నారం బీటీ రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించిన్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చంద్రకుమార్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా

కడ్తాల్ (తలకొండపల్లి), ఆగస్టు 14: సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా కల్పించవచ్చని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందింది. అనంతరం వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో ఆమెకు రూ.25,500 చెక్కు మంజూరైంది. బుధవారం గ్రామంలో బాధితురాలి కుటుంబ సభ్యుడికి చంద్రశేఖర్‌రెడ్డి చెక్కును అందజేశారు. వారి వెంట బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు జంగయ్య, నాయకులు రవీందర్, ఆంజనేయులు, రాజు, గోపాల్, మల్లేశ్, సైదులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

యాచారం బస్టాండ్ లో సైకిల్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

యాచారం, ఆగస్టు14: దొంగలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాచారం ఏఎస్సై శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సైకిల్‌పై పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేజర్ గ్రామ పంచాయతీల్లో జరిగే సంతలు, బస్టాండ్ లలో, రద్దీగా ఉండే ప్రదేశాల్లో దొంగలు నగదు, సెల్‌ఫోన్లు చోరీ చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకొని వారికి మాయమాటలు చెప్పి, విలువైన ఆభరణాలు ఎత్తుకెళ్తున్నారన్నారు. సంతకు వచ్చే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని చిరు వ్యాపారులు, ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సంతోష పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

శ్మశాన వాటిక గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కౌన్సిలర్ విద్యారెడ్డి

పెద్ద అంబర్‌పేట, ఆగస్టు 14: వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్టు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యారెడ్డి అన్నారు. పెద్దఅంబర్‌పేట నాలుగో వార్డు పరిధి శాంతినగర్‌లో రూ. 17 లక్షలతో చేపట్టనున్న స్మశాన వాటిక ప్రహరీ నిర్మాణ పనులకు బుధవారం ఆమె శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు విజయేందర్‌రెడ్డి, వివిధ కాలనీల అధ్యక్షుడు శామ్యూల్, మోహన్‌రెడ్డి, సంతోశ్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, నిరంజన్‌గౌడ్, సమ్మయ్య, మల్లన్న, రమాదేవి, నరసప్ప, మల్లేశ్, రామచందర్, తిరుమల్ పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

షాద్‌నగర్‌రూరల్, ఆగస్టు 14: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని దంతికుంట తండాలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం స్వామివారికి పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, నాయకులు తండావాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

ఇబ్రహీంపట్నంరూరల్, ఆగస్టు 14 : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని యువజన సంఘాల నాయకుడు దారు శరత్‌రావు అన్నారు. మండల పరిధిలోని ఏన్గల్‌గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు టైబెల్టులు, ఐడీకార్డులతో పాటు గ్రీన్ కార్పెట్స్, ఇతర వంటసామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిరణ్, ఉపాధ్యాయులు నర్సింహ, శోభ, ప్రవీణ్, బాలమణి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

కడ్తాల్, ఆగస్టు 14: సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ వరప్రసాద్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థులకు, కడ్తాల్ పోలీసులు సైబర్ నేరాల అవగాహనపై పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో జరిగే నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. అదే విధంగా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని, బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని పేర్కొన్నారు. పోటీ పరీక్షల విజేతలకు గురువారం సీఐ శివప్రసాద్ బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ వరప్రసాద్

కడ్తాల్‌లో హర్ ఘర్ తిరంగా

కడ్తాల్, ఆగస్టు 14: ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సాయిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో జాతీయ జెండాను చేతబూని ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటికీ జాతీయ జెండా ఎగురవేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో సాయిలాల్‌నాయక్, భాస్కర్‌నాయక్, భగీరథ్‌జీ, వీరయ్య, శేఖర్, రవీందర్‌రెడ్డి, మహేశ్, శ్రీశైలంగౌడ్, ప్రేమ్ కుమార్, శ్రీకాంత్‌నాయక్, పంతూనాయక్, గణేశ్ పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : బీజేవైఎం ఆధ్వర్యంలో శంకర్‌పల్లి మున్సిపాలిటీలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం శంకర్‌పల్లి పట్టణంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం శంకర్‌పల్లి మున్సిపల్ అధ్యక్షుడు లోకేష్, మండల అధ్యక్షుడు హర్షవర్ధన్, బీజేపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాములుగౌడ్, మున్సిపాలిటీ ఇన్‌చార్జి వాసుదేవ్ కన్నా, సీనియర్ నాయకులు జైరాం వీరేందర్, వెంకటేశ్, అప్పారావు, శ్రీకాంత్, నితిన్, బీజేపీ, బీజేవైఎం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా యాత్రలో పాల్గొన్న బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్

చేవెళ్ల రూరల్ : శంకర్‌పల్లిలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

ప్రమాద బీమా అవసరం

చేవెళ్ల రూరల్, ఆగస్టు 14 : చేవెళ్ల మండల పరిధిలోని రామన్నగూడ గ్రామానికి చెందిన యున నాయకుడు, పెద్దొళ్ల పర్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దొళ్ల దయాకర్ గ్రామానికి చెందిన 225 మంది గ్రామస్తులకు రూ.10 లక్షల తపాలా (పోస్టల్) ప్రమాద బీమా పాలసీలను ఒక సంవత్సరం పాటు చేయించారు. ఒక్కో వ్యక్తికి రూ.725 చొప్పున ఒక సంవత్సరం పాటు రూ.లక్ష 63వేల125 బుధవారం ట్రస్ట్ చైర్మన్ పెద్దొళ్ల దయాకర్ తపాల సంస్థ అధికారులకు చెల్లించారు. ఈ సందర్భంగా పెద్దొళ్ల పర్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దొళ్ల దయాకర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి కుటుంబానికి ప్రమాద బీమా అవసరమని భావించి మా గ్రామంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రజల సహకారంతో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి గ్రామాభివృద్ధే ధ్యేయంగా మున్ముందు మరిన్ని సేవా, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో వికారాబాద్ సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ. ఎంవో భీరయ్య, తపాలా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సాయికుమార్, మాజీ సర్పంచ్ పెద్దొళ్ల ప్రభాకర్, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

తపాలా ప్రమాద బీమా పాలసీల కార్డులు అందజేస్తున్న ట్రస్ట్ చైర్మన్ దయాకర్

విద్యార్థులకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తాం

నందిగామ, ఆగస్టు14: నందిగామ మండలం మేకగూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 160 మంది విద్యార్థులకు బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీటీసీ రాజూనాయక్ సొంత ఖర్చులతో స్పోర్ట్స్ డ్రెస్సులు, షూలను బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా తన వంతు సాయంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పార్వతమ్మ మల్లేశ్, బీఆర్ఎస్ నేత రాజు, నాయకులు మోహన్, శ్రీశైలం, భాస్కర్, కుమార్, రమేశ్, వంశీ, బాలచారి, గిరి, మహేశ్, మల్లేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూలు, డ్రెస్సులు అందజేస్తున్న మాజీ ఎంపీటీసీ రాజూనాయక్

ఘనంగా పట్టభద్రుల దినోత్సవం

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14 : ఇబ్రహీంపట్నం సమీపంలోని హిందూ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఆర్డీఏ డైరెక్టర్ రాజాసింగ్ సంఘ దర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ అధికారి నాగేంద్రబాబు కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్, ఆర్‌వీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరిరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేత

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న కెనరా బ్యాంక్ డీజీఎం సునీల్‌కుమార్, సైబర్ సెక్యూరిటీ ఏసీపీ అంజయ్య, డీఎం రాజేశ్వరి

కడ్తాల్, ఆగస్టు 14: కెనరా బ్యాంక్ అందిస్తున్న సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ డీజీఎం సునీల్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్‌కు చెందిన 11 బ్రాంచ్‌ల పరిధిలోని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన 66మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 2,64,000, అంబేద్కర్ విద్యాజ్యోతి పథకంలో స్కాలర్‌షిప్‌లు మంజూరయ్యాయి. బుధవారం మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్స్‌లో నిర్వహించిన స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమానికి, ముఖ్యఅతిథులుగా ఏసీపీ అంజయ్య, బ్యాంక్ డీజీఎం సునీల్ కుమార్, రీజినల్ డీఎం రాజేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీజీఎం మాట్లాడుతూ కెనరా బ్యాంక్ అందిస్తున్న సేవలను విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. 11 సంవత్సరాల్లో 95,245 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.46 కోట్ల స్కాలర్‌షిప్‌లను అందజేశామని పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకోని 44,742 మంది విద్యార్థులకు రూ.18 కోట్ల స్కాలర్‌షిప్‌లను అందజేయనున్నట్లు ఆయన వివరించారు. ఏసీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేయడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో కడ్తాల్ కెనరా బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్, వివిధ బ్రాంచ్‌లకు చెందిన మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామస్తులకు ఉపాధి కల్పించాలి

పరిశ్రమ ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

నందిగామ, ఆగస్టు14: నందిగామ మండలంలోని ఎమ్ఎస్ఎన్ పరిశ్రమ ఎదుట పరిశ్రమ సమీపంలోని పెద్దకుంటతండా, బండకుంటతండాలకు చెందిన గ్రామస్తులు బుధవారం పరిశ్రమ ఎదుట ఆందోళన చేపట్టారు. తమ గ్రామంలో పరిశ్రమ ఏర్పాటు చేసి తమకు ఉపాధి కల్పించడం లేదని, పరిశ్రమలో తమకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. గ్రామస్తులకు నందిగామ మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, స్థానిక నాయకులు మద్దతు తెలిపారు. దీంతో పరిశ్రమ ప్రతినిధులు వచ్చి ఆందోళనకారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

డిగ్రీ కళాశాల భవనం అందుబాటులోకి తీసుకురావాలి

ఇబ్రహీంపట్నంరూరల్, ఆగస్టు 14 : ఇబ్రహీంపట్నం సమీపంలోని వినోభానగర్‌లో నిర్మిస్తున్న డిగ్రీ కళాశాల భవనాన్ని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని బీజేవైఎం జిల్లా కార్యదర్శి మైలారం విజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కళాశాల భవనం ప్రారంభించి పదేండ్లు గడుస్తున్నా నేటికీ అందుబాటులోకి తీసుకురాకపోవటం సిగ్గుచేటన్నారు. చిన్నచిన్న గదులతో షిఫ్టుల పద్ధతిలో ఇంటర్, డిగ్రీ తరగతులు కొనసాగుతుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. వెంటనే కళాశాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

లయన్స్ క్లబ్ సేవలు విస్తృత పరుస్తాం

ఆమనగల్లు, ఆగస్టు 14: లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో లయన్స్ సేవలను మరింత విస్తృతపరుస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని భవానీ గార్డెన్‌లో లయన్స్ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే ఉచిత మెగా హెల్త్ క్యాంపులు, ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ట్యాంకుల నిర్మాణం, ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. అనంతరం క్లబ్ వార్షిక ప్రణాళికను సిద్ధం చేశారు. కార్యక్రమంలో ఎల్సీఐఎఫ్ ఏరియా లీడర్ నరేందర్‌రెడ్డి, కో ఆర్డినేటర్లు చెన్నకిషన్‌రెడ్డి, రాంరెడ్డి, లయన్స్ దవాఖాన చైర్మన్ దామోదర్‌రెడ్డి, కార్యదర్శి మహేశ్, కోశాధికారి నర్సింహ, పీఆర్‌వో పాషా పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కడ్తాల్ (తలకొండపల్లి), ఆగస్టు 14: తలకొండల పరిధిలోని చీపునుంతల గ్రామానికి చెందిన వీరప్ప అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.3 వేలు, బీఆర్ఎస్ గ్రామ కమిటీ తరుపున రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కడ్తాల్ మండలంలోని చరికొండ గ్రామానికి చెందిన సత్తయ్య, చంద్రమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం మాజీ ఎంపీటీసీ రాములుగౌడ్ స్థానిక నాయకులతో బాధిత కుటుంబాలను పరామర్శించి బాధిత కుటుంబానికి రూ.3వేలు, మృతురాలి కుటుంబానికి 50 క్వింటాలు బియ్యం అందజేశారు. అలాగే తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి మహ్మద్ షకీల్ అనారోగ్యంతో ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మండలానికి చెందిన మైనార్టీ నాయకులు షకీల్‌ను పరామర్శించారు. వైద్య ఖర్చుల కోసం రూ.15,500 అందజేశారు. వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ జనార్దన్‌రెడ్డి, నాయకులు నరోత్తమ్‌రెడ్డి, బాలకుమార్ గౌడ్, గిరిబాబు, రమేశ్‌గౌడ్, బ్రహ్మచారి, శేఖర్, పర్వతాలుయాదవ్, శ్రీనివాస్, యాదిలాల్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కల్వకుర్తి మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన చిన్నారి చిటికెల అక్షిత పుట్టినప్పటి నుంచి మాటలు రాక ఇబ్బందులు పడుతుంది. తల్లిదండ్రులు చిన్నారికి దవాఖానలో చికిత్స అందిస్తున్నారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ దృష్టికి అక్షిత విషయాన్ని స్థానిక నాయకులు తీసుకెళ్లారు. బుధవారం చిన్నారి వైద్య ఖర్చుల కోసం ట్రస్ట్ తరుపున రూ.15వేలు అందజేశారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ శేఖర్ యాదవ్, నాయకులు శ్రీశైలంగౌడ్, రమేశ్, వెంకటయ్య, మల్లేశ్, గణేశ్, నరేశ్, రామకృష్ణ, శేఖర్‌గౌడ్, నాగరాజు పాల్గొన్నారు.